మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 1 జూన్ 2024 పేజీలు 8

# 2024 విద్యా సంవత్సరంలో 100 శాతం విద్యార్థుల నమోదు జరగాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఈ విద్యా సంవత్సరంలో ఏ ఒక్క బడి ఈడు పిల్లలు బడి బయట లేకుండా ప్రతి ఒక్కరిని పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఐ.డి.ఒ.సిలోని సమావేశ మందిరంలో బడిబాట కార్యక్రమం సన్నద్ధత పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, ఎలాంటి భేదభావం లేకుండా చదువుకునే హక్కు ప్రతి ఒక్క పిల్లలకు కల్పించడం జరిగిందన్నారు. కొంత మంది తల్లిదండ్రులు వారి ఆర్థిక స్థోమత లేకున్నా తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని అప్పులు చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న నాణ్యమైన విద్య పై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. బడిబాట కార్యక్రమం జూన్ ,3 నుండి 19 వరకు నిర్వహించడం జరుగుతుందనీ, షెడ్యూల్ ప్రకారం రోజువారీ కార్యక్రమాలు నిర్వహిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం జూన్ 3 నుండి 19 వరకు గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తూ, విద్యార్థులను గుర్తించి విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ వారికి ప్రభుత్వ పాఠశాలల్లో పేర్లు నమోదు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఎల్. ఎన్ ప్రోగ్రాం ద్వారా సాధించిన ప్రగతిని గ్రామాల్లో వివరించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉన్న పంచాయతీ సెక్రటరీ, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామప్రజలు, అంగన్వాడీ కార్యకర్తలతో సమన్వయం చేసుకోవాలని ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం గణనీయంగా నమోదు చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు అందరూ గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉంటూ ఏ ఒక్క విద్యార్థి బడి బయట ఉండకుండా పాఠశాలల్లో పేర్లు నమోదు చేయించాలని సూచించారు. విద్యార్థి యొక్క సామర్థ్యాలను గుర్తించి ఉన్నత స్థాయికి ఎదిగెందుకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులు, మహిళా సమాఖ్య అధ్యక్షులు, యం. ఈ. ఒ లు, మండల మండల అభివృద్ధి అధికారులు, ఎంపీఓ లు, క్లస్టర్ హెడ్మాస్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కౌంట్‌డౌన్ షురూ..

- మండలికి వెళ్ళేది ఎవరో? - పార్లమెంటులో పాగా వేసేదెవరో?
- 2, 4 తేదీలలో తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- పాలమూరు జిల్లాలో ఉత్కంఠత రేపుతున్న ఫలితాలు
- బెట్టింగ్ రాయుళ్ళలో టెన్షన్... టెన్షన్










**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** పార్లమెంట్, శాసన మండలి ఎన్నికల్లో పోటీచేసిన రాజకీయ పార్టీల అభ్యర్థుల భవితవ్యం త్వరలో తేలనుంది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌యస్ ప్రధాన రాజకీయ పార్టీల్లో ఈ ఎన్నికల ఫలితాలు ఉత్కంఠత రేపుతున్నాయి. ఇప్పటికే అభ్యర్థుల కౌంట్‌డౌన్ షురూ అయింది. ఈ నెల 2వ తేదీన, 4వ తేదీలలో ఒక్కరోజు విరామ వ్యవధిలోనే మరో ఎన్నిక ఫలితాలు తేలనుండడంతో అభ్యర్థుల్లో ఒకింత ఆశ, మరో ప్రక్క భయం రెండు కన్పిస్తున్నాయి. శాసన మండలికి వెళ్ళేది ఎవరో? పార్లమెంటులో పాగా వేసేదెవరో? అనే ఆయోమయానికి తెర పడనుండడంతో ముఖ్యంగా బెట్టింగ్ రాయుళ్ళ గుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నాయి. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఈ నెల 4వ తేదీన జరగనుంది. అదేవిధంగా కసిరెడ్డి నారాయణరెడ్డి రాజీనామాతో ఖాళీ ఏర్పడ్డ శాసన మండలి సభ్యుని ఎన్నిక ఇటీవల ముగిసింది. ఇందుకు సంబంధించి ఇందుకు సంబంధించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ఈ నెల 2వ తేదీన వెలువడనున్నాయి. లోక్‌సభ శాసన మండలి ఎన్నికల్లో భాగంగా ఓట్లు లెక్కింపు ప్రక్రియ జిల్లా అధికార యంత్రాంగం,

మిగతా 2లో

# చెంచులక్ష్మి మ్యూజియం పూర్తిస్థాయి హంగులతో పునరుద్ధరిస్తాం

## - 100 చెంచు కుటుంబాలు ఉపాధి పొందేల మన్ననూరులో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తాం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని మున్ననూరు గ్రామాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ. శరత్, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తో కలిసి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన చెంచులక్ష్మి మ్యూజియం పరిసరాలు, షాపింగ్ కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించారు మ్యూజియంలో ఉన్న మరమ్మతులను చేపట్టేందుకు ప్రణాళికలు తయారుచేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. మ్యూజియం ఆవరణలో పర్యాటక షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి 100 మంది చెంచులకు ఉపాధి అవకాశాలు

మిగతా 2లో

# ఏసీబీ వలలో ముగ్గురు విద్యుత్ శాఖ అధికారులు

- రెండు లక్షల బిల్లుకు రూ.19వేల డిమాండ్
- రూ.10వేలు తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయిన ఎస్ఈ, డీఈ, ఏఈలు



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గత కొన్ని రోజులుగా వనపర్తి జిల్లాలో ఇటు రైతులను అటు విద్యుత్ శాఖలో పని చేసే కాంట్రాక్టర్‌లను డబ్బుల కోసం పీడిస్తున్న వనపర్తి జిల్లాకు చెందిన ముగ్గురు విద్యుత్ శాఖ అధికారులను శుక్రవారం రాత్రి మహబూబ్ నగర్ ఏసీబీ డీఎస్పీ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులను పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే వనపర్తి జిల్లా కొత్తకోట మండలం నిర్వేన్ గ్రామానికి చెందిన నడిపన్నగారి ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి వనపర్తి విద్యుత్ శాఖలో ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రవీణ్ కుమార్ విద్యుత్ శాఖలో చేపట్టిన కాంట్రాక్ట్ పనికి రెండు లక్షల పదకొండు వేల నాలుగువందల ఇరవైఒక్క రూపాయలు విద్యుత్ శాఖ నుంచి చెల్లించాల్సి ఉండగా అందుకు ఎలక్ట్రిసిటీ ఎస్ఈ పి. నాగేంద్ర కుమార్, డీఈ (ఆపరేషన్) ఎం. నరేందర్ కుమార్, మధుకర్ అసిస్టెంట్ ఇంజనీర్ (టెక్నికల్) లు రూ.19వేలు డిమాండ్ చేయగా రూ.10వేలకు అధికారులతో ఒప్పందం కుదుర్చుకుని శుక్రవారం సాయంత్రం రూ.10వేలు గోపాల్‌పేట రోడ్డులోని విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయంలో బాధితుడు పదివేల రూపాయలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు ముగ్గురు అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పట్టుబడిన విద్యుత్ శాఖ అధికారులను నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరుచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ కృష్ణ గౌడ్ తెలిపారు. ఈ దాడులలో ఏసీబీసీఐలు లింగస్వామి, జిలాని, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, మరో పది మంది కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# అన్నదాతలు ఆందోళన చెంద వద్దు

- జిల్లా రైతులకు సరిపడా విత్తనాలు
- ఎరువులు అందుబాటులో ఉన్నాయి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**నారాయణపేట, మేజర్ న్యూస్:** రాబోయే వానా కాలం 2024 కు గాను జిల్లా రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు అందుబా టులో ఉన్నాయని, జిల్లాకు జీలుగ విత్తనాలు 1700 క్వింటళ్ళు కేటాయిం చబడినవనీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆగ్రో రైతు సేవా కేంద్రాలు (ఏఆర్ఎస్) మరియు పి.ఏ.సి.ఎస్. ల ద్వారా 31-05-2024 శుక్రవారం వరకు 999.60 క్వింటాళ్ళ విత్తనాలు 60% సబ్సిడీపై అనగా దాదాపు 55,77,768/- రూపాయల వరకు సబ్సిడీ, 1776 మంది రైతులకు ఇప్పటివరకు సరఫరా చేయడం జరిగినదని. మిగిలిన 700.4 క్వింటాళ్ళ విత్తనాలు వచ్చే వారంలోపల రైతులకు సరఫరా చేయబడతయని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో వర్షాలు కొంతమేర పడినప్పటికి ఇంకా పూర్తిస్తాయిలో నేల ఉష్ణోగ్రతలు తగ్గ లేదు. ఇంకనూ నేల ఉష్ణోగ్రతలు 35 ³%జ% పైబడే ఉన్నవి. జీలుగ విత్తనాలు వేయడానికి నేల ఉష్ణోగ్రతలు 35 ³%జ% కన్నా తగ్గ వలసి ఉన్నది కావున రైతులు తొందర పడకుండా నేల ఉష్ణోగ్రతలు తగ్గిన తర్వాతనే విత్తుకోవాలని తెలిపారు. లేనిచో జీలుగ మొలక శాతం తగ్గుతుంది తద్వారా రైతులు నష్ట పోవలసి వస్తుందనీ అన్నారు. జిల్లాలో రాబోయే వానాకాలం 2024లో 1,85,000 ఎకరాలలో ప్రత్తి పంట సాగవుతుందన్న అంచనాలతో 3,70,000 ప్రత్తి విత్తన ప్యాకెట్లు అవసరం కాగా జిల్లాలో ఇప్పటికే 3,82,741 ప్యాకెట్లు 245 విత్తన దుకాణాలలో రైతులకు అందుబాటులో ఉంచడమైనదనీ తెలిపారు. ఇప్పటికీ రైతులు 1,31,355 ప్రత్తి ప్యాకెట్లు కొనుగోలు చేశారు. ఇంకనూ జిల్లాలో 2,51,386 ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి అన్నీ ప్రత్తి హైబ్రీడ్ రకాలు నారాయణపేట జిల్లా నేలలకు

మిగతా 2లో

## కౌంట్‌డౌన్ షురూ..

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లా కావడంతో ఇక్కడి ఎన్నికల ఫలితాలపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. మేమే గెలుస్తామంటూ బీరాలు పలుకుతున్న అభ్యర్థుల్లో ఎవరి అంచనాలు వారికి ఉన్నాయి. ఇలా ఉండగా పార్లమెంట్ ఎన్నికలు ఎంతో ఉత్కంఠ భరితంగా జరిగాయో ఎమ్మెల్సీ ఎన్నిక కూడా అంతే ఉత్కంఠ భరితంగా జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత స్వల్ప వ్యవధిలోనే ఈ రెండు ఎన్నికలు రావడం రాజకీయ పార్టీలకు ఇజ్జత్‌కా సవాల్‌గా మారింది. మహబూబ్‌నగర్ పార్లమెంట్ బరిలో నుండి కాంగ్రెస్ తరపున డా॥ చల్లా వంశీచంద్‌రెడ్డి, బిజెపి తరపున డికె అరుణ, బిఆర్‌యస్ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ తరపున డా॥ మల్లురవి, బిజెపి తరపున భరత్ కుమార్, బిఆర్‌యస్ తరపున ఆర్‌యస్ ప్రవీణ్‌కుమార్‌లు పోటీ పడ్డారు. అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ నుండి మన్నె జీవన్‌రెడ్డి, బిఆర్‌యస్ తరపున నవీన్‌కుమార్ రెడ్డిలు హోరాహోరి తలపడ్డారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్‌పి చైర్మన్‌లు, జడ్‌పిటిసిలు, మున్సిపల్ చైర్మన్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, ఎక్స్ అఫిషియో సభ్యులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడంతో గెలుపు ఎవరిదో అనే ఉత్కంఠత నెలకొంది. మరొప్రక్క పార్లమెంట్ ఎన్నికలు కూడా అన్ని రాజకీయ పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. ఈ నేపథ్యంలో 2, 4వ తేదీలలో ఓట్ల లెక్కింపు తర్వాత ఈ జిల్లాల్లో రాజకీయ సమీకరణలు ఏవిధంగా ఉంటాయోనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఫలితాలు వెలువడేవరకు వేచిచూద్దాం.

## చెంచులక్ష్మి మ్యూజియం పూర్తిస్థాయి హంగులతో పునరుద్ధరిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

కల్పిస్తామని అన్నారు. అనంతరం సానిటరీ నాప్కిన్ కేంద్రం పరిశీలించి, యంత్రాలు ప్లాన్ చేయడం లేదని చెంచు మహిళలు తెలపడంతో భద్రాచలంలో నడిచే నాప్కిన్ కేంద్రం మాదిరిగానే ఈ యంత్రాలు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మున్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. చెంచులక్ష్మి మ్యూజియం అభివృద్ధితోపాటు పూర్తిస్థాయి హంగులతో పర్యాటకులకు మరింత ఆహ్లాదకరంగా పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. స్థానిక యువతకు ఉపాధి లభించేలా చర్యలు ఉండాలని సూచించారు. ఐటిడిఏ కార్యాలయానికి పూర్తిస్థాయి అధికారులను నియమించేలా ముఖ్యమంత్రి దిష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక చెంచు గిరిజన ప్రజాప్రతినిధులు నాయకులు కలిసి గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ కు పలు సమస్యలను వివరించారు. ఐటిడిఏ కార్యాలయానికి ప్రత్యేక భవనం కేటాయించాలని అధికారు యంత్రంగాన్ని ఏర్పాటు చేయా

## అన్నదాతలు ఆందోళన చెంద వద్దు

(మొదటిపేజీ తరువాయి)

అనుకూలమైనవి మరియు జిఏసి సిఫారసు చేయబడి, బి.జి.-2 సాంకేతికతతో రూపొందించబడ్డ విత్తనాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

***నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు..... జిల్లా ఎస్పీ***

సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో తహసిల్దార్ ఎస్ ఐ, వ్యవసాయ అధికారి తో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో తనిఖీలు చేపడుతున్నామని, ఎవరైనా నకిలీ విత్తనాలు, లూజ్ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. అవసరమైతే పి.డీ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే నకిలీ, లూజ్ విత్తనాల విక్రయానికి సంబంధించి జిల్లాలో 5 కేసులు నమోదు చేశామని, 1000 కిలోల లూజ్ విత్తనాలు పట్టుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డీపీఆర్ఓ ఏం. ఏ. రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు వ్యతిరేక దినోత్సవం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో మే 31 పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మెడికల్ సిబ్బంది ఆశ వర్కర్లు ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణకుమారి పొగాకు తినడం పొగాకు తాగడం వల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు పొగాకు తినడం వల్ల క్యాన్సర్ క్షయవ్యాధి వంటి రోగాల బారిన పడతారని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ క్లై వెన్ మార్క సిహెచ్ఓ సిద్ధ గౌడ్ శివలీల సుచిత్ర కౌశల్య సూపర్వైజర్స్ ఆశ వర్కర్స్ తదితరులున్నారు

## బాలాజీ సేవలు మరువలేనివి : జిల్లా కలెక్టర్ జి రవి నాయక్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రెవెన్యూ శాఖలో 41 సంవత్సరం లు పని చేసిన తహశీల్దార్ బి. బాలాజీ రావు ప్రజల మన్ననలు పొందారని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో కలెక్టరేట్ తహశీల్దార్ బి.బాలాజీ రావు కు ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్,అదనపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావు,డి.అర్. ఓ రవి కుమార్,కలెక్టరేట్ ఏ. ఓ.శంకర్ లు మాట్లాడుతూ ఆయన సేవలు కొనియాడారు. అనంతరం జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్లు, డి.అర్.ఓ ,కలెక్టరేట్ సిబ్బంది బాలాజీ రావు దంపతులను ఘనంగా సన్మానించారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ టీం అధికారులు



**చిన్నచింతకుంట .మేజర్ న్యూస్** చిన్న చింతకుంట మండలం లోని పలు ఫర్టిలైజర్ షాప్స్ లను టాస్క్ ఫోర్స్ స్పెషల్ టీం అధికారులు ప్రశాంత్ రెడ్డి, సదాతుల్లా .శుక్రవారం తనిఖీలు నిర్వహించి, డీలర్‌లకు పలు సూచనలు చేశారు ఫర్టిలైజర్ డీలర్లు తప్పనిసరిగా రైతులకు విక్రయించిన విత్తనాల వివరాలు తెలుసుకున్నారు. రైతు వారీగా రిజిస్టర్ లో పొందు పరచాలని, సీడ్ మరియు ఫెర్టిలైజర్ స్టాక్ వివరాలు స్టాక్ రిజిస్టర్ లు రోజు వారీగా నమోదు చేయాలని. రైతులు ?వ్యవసాయ శాఖ అధీకృత డీలర్స్ నుండి మాత్రమే విత్తనాలు కొనాలని సూచించారు. ?రశీదు మరియు విత్తన ప్యాకింగ్ బ్యాగ్ తప్పనిసరిగా పంట కాలం ముగిసేవరకు భద్రపరుచుకోవాలని, తగినంత వర్షపాతం పడినప్పుడే రైతులు విత్తనాలు విత్తుకోవాలని సూచించారు.

## వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి : జిల్లా కలెక్టర్ జి రవి నాయక్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లాలో జిల్లా పంచాయతీ అధికారిగా పదవీ విరమణ చెందుతున్న బి. వెంకటేశ్వర్లు జిల్లాలో పని చేసిన కాలం లో మంచి సేవలు అందించారని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ పట్టణ కేంద్రం లో కాళికాంబ కళ్యాణ మండపంలో జిల్లా పంచాయతీ అధికారిగా పదవీ విరమణ చేయుచున్న వెంకటేశ్వర్లుకు పంచాయతీ రాజ్‌శాఖ %శ్రీ%అధికారులు,సిబ్బంది ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో డివిజనల్ పంచాయతీ అధికారిగా,జిల్లా పంచాయతీ అధికారిగా పది సంవత్సరంలు పూర్తి చేశారని,పంచాయతీ రాజ్ శాఖ లో ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుని ఎటువంటి ఆరోపణలు లేకుండా ప్రజలకు సేవలు అందించారని అభినందించారు. ఏ స్థాయి లో ఉన్న ఉద్యోగం లో నిరంతరం కష్టపడి పని చేసినప్పుడే సార్థకత వుంటుందని అన్నారు. డి.పి. ఓ గా వేసవి లో మంచి నీటి ఎద్దడి పై ఆయన అందించిన సేవలను కలెక్టర్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు దంపతులను జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్,అదనపు కలెక్టర్ లు శాలువా తో ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు,జడ్. పి.సి.ఈ.ఓ రాఘ వేంద్ర రావు,జిల్లా అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు,సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## ఆస్పత్రిలో చికిత్స పొందుతూన్న పలువురిని పరమర్శించిన పేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన వారిని శుక్రవారం హైదరాబాద్‌లోని వారు చికిత్స పొందుతున్న వివిధ హాస్పిటలల్లో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి స్వయంగా వారి దగ్గరకి వెళ్లి పరామర్శించారు. హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ముడవత్ అర్జున్ రోడ్డు ప్రమాదానికి గురై విషయం తెలుసుకొని వారిని ఎమ్మెల్యే పరామర్శించారు. రోడ్డు ప్రమాదం లో గాయపడి హైదరాబాద్‌లోని వెల్‌నెస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన సుజాత మరియు చిన్నారి దీపాలను ఎమ్మెల్యే హాస్పిటల్ కు వెళ్ళి పరామర్శించి వారి యోగక్షేమాలను కుటుంబ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. నారాయణపేట మండలం పేరపళ్ళ గ్రామానికి చెందిన అరుణ్ అనే యువకుడికి గత కొంతకాలంగా కిడ్నీ పాడై అనారోగ్యంతో బాధపడుతుంటే కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనిరావడంతో అరుణ్ కు నిమ్స్ హాస్పిటల్‌లో సంబంధిత డాక్టర్లతో మాట్లాడి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయించడం జరిగింది. ఆపరేషన్ విజయవంతం అయ్యాక వారిని ఎమ్మెల్యే గారు వెళ్లి వారికి అందుతున్న వైద్యం పై ఆస్పత్రిలోని డాక్టర్లని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్లకు సూచించారు.

## తెలంగాణ రాష్ట్ర పర్యటన సందర్బంగా మొదటి సమావేశం పేటలో ఏర్పాటు చేసిన పద్మశాలి సంఘం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** శుక్రవారం రోజు పద్మశాలి సంఘం 33 జిల్లాల పర్యాటక సందర్భంగా మొట్ట మొదటి సమావేశం జిల్లాల ప్రాంత అధ్యక్షులు కమర్తపు మురళి, ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు కెంచె ఉదయంభాను అధ్యక్షతన స్థానిక నారాయణ పేట జిల్లా కేంద్రం లో మార్కండేయ స్వామి దేవాలయంలో సమావేశం నిర్వహించినారు. కార్యక్రమం ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు కమర్తపుమురళి మాట్లాడుతూ జిల్లాలోని కుల భాంధవుల సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి ప్రాంత పద్మశాలి సంఘం కృషి చేస్తామన్నారు. ఈ పర్యటనలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు మెతుకు సత్యం, కోశాధికారి బొమ్మ రఘురాం, ఉపాధ్యక్షులు కత్తుల సుదర్శన్, పెద్ది జగదీశ్వర్, కార్యదర్శి రాపోలే జ్ఞానేశ్వర్, అఖిలభారత పద్మశాలి సంఘం వైద్య ఆరోగ్య విభాగం అధ్యక్షులు డాక్టర్ సోమచంద్రశేఖర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం వైద్య ఆరోగ్య విభాగం అధ్యక్షులు డాక్టర్ పాసికంటి విష్ణుమూర్తి గారు, డాక్టర్ కొప్పెర వెంకట హరి హర కిషన్, చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు కందగట్ల బిక్షపతి,చేనేత వర్గాల ఐక్య వేదిక అధ్యక్షులు చిక్క దేవదాస్,ఇంజనీర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కాచర్ల రాజకుమార్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గౌతమ్,కోశాధికారి ముదిగొండ నర్సింగ్,రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు గుంటకల్ రూప సదాశివ, చిన్నకోట్ల స్వప్న, కడివేరి అరుణ, పేరాల సుజాత, రాష్ట్ర నాయకులు మేక మోహన్ దాస్ ఉత్తర్ పల్లి కృష్ణ నారాయణపేట ప్రధాన కార్యదర్శి జెన్ను ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు డా. క్యాతం రఘు, పట్టణ కార్యదర్శి సాంబారి శ్రీనివాసు, మండల, గ్రామ పద్మశాలి కులభందవులు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన ఏఆర్ ఎస్సై కుటుంబానికి భద్రత ఎక్స్గ్రేసియ చెక్కును అందించిన ఎస్పీ

**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ జిల్లా పరిధిలో పోలీస్ సాయుధ దళ కార్యాలయం లో పనిచేస్తూ ఈ సంవత్సరం జనవరి నెలలో అనారోగ్యం చేత మరణించిన ఏఆర్ఎస్ఐ సురేష్ బాబు కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రితిరాజ్, ఎనిమిది లక్షల రూపాయల భద్రత ఎక్స్ గ్రేసియ చెక్కును అందించారు. పెన్షన్ మరియు ఇతర ప్రయోజనాలను త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని మరియు వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్యాలయ సూపరింటెండెంట్ నాగేంద్ర, సురేష్ బాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అభిషేకాలు యజ్ఞం



**మహమ్మదాబాద్ మేజర్‌న్యూస్:** హనుమాన్ జయంతి పునస్కరించుకొని గాదిర్యాల్ లో వీర హనుమాన్ ఆలయంలోఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. 25 నక్షత్ర యజ్ఞ గుండాలు 80 మంది దంపతులతో యజ్ఞం చేపట్టారు. అన్నదాన కార్యక్రమం దాతలు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

## పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**మక్తల్ మేజర్ న్యూస్** ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా మఖ్తల్ పట్టణంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రి నుంచి అంబేద్కర్ చౌక్ మీదుగా ర్యాలీ చేసి, పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. జీవితంలో ఏ రకమైన పొగాకు ఉత్పత్తులను ఎప్పుడూ ఉపయోగించనని లేదా తిననని ప్రతిజ్ఞ చేయించారు. కుటుంబసభ్యులు, స్నేహితులు, పరిచయస్తులందరినీ పొగాకు ఉత్పత్తులను ఉపయోగించకూడదని ప్రేరేపిస్తానని, పొగాకు ఉత్పత్తుల వాడకం నుండి నా పర్యావరణ రక్షణకు కూడా సహకరిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ హబీబ్, డాక్టర్ విరోజ, ఏఎన్ ఎం సత్యనారాయణమ్మ, అనసూయ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులుగా జర్పుల శ్రీను నాయక్ నియామకం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులుగా కల్వకుర్తి పట్టణానికి చెందిన జర్పుల శ్రీను నాయక్ శుక్రవారం నియమకమ య్యారు. ఈ మేరకు ఎన్ఎస్‌యుఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ నియా మక పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో గిరిజన ప్రాంతానికి చెందిన నన్ను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో మరిన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు, ఎన్నికకు సహకరించిన డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపి కుటిల ప్రయత్నాలను తిప్పి కొట్టాలి - సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్

**పాలమూరు మేజర్ న్యూస్:** డాక్టర్‌బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేందుకు కుట్ర చేస్తున్న బిజెపి కుటిల ప్రయత్నాలను ప్రజలంతా తిప్పి కొట్టాలని సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ అన్నారు. శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కెవిపిఎస్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను ఆయన పాల్గొని ప్రారంభించారు. సామాజిక సమస్యలపై పనిచేసేందుకు 1998లో కేవీపీఎస్ ఏర్పడిందన్నారు.రాష్ట్రంలో, దేశంలో, నేటికీ సామాజిక అసమానతలు కొనసాగుతు నాయన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉత్తర భారత దేశంలో దళితులపై దాడులు హత్యలు పెరిగిపోతున్నాయన్నరు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ రిజర్వేషన్ లేకుండా చేస్తుందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని ఉన్న ఉద్యోగాలు తొలగించిందన్నారు.దళిత యువకులు తమ హక్కులకై పోరాడినప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం, శాస్త్రీయ ఆలోచన, రాజ్యాంగం రిజర్వేషన్లు అంశాలపై రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు మాట్లాడారు. కెవిపిఎస్ నాయకులు మాణిక్యం రాజు అధ్యక్షతన జరిగిన శిక్షణ తరగతుల్లో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య,రాష్ట్ర కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవి,టౌన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ సత్యం, ఆది విష్ణు, వెంకట్ రాములు పాల్గొన్నారు

# పొగాకు ఉత్పత్తులు అత్యంత ప్రమాదకరం






**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలినీ జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా వెంకట్ దాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకట్ దాస్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ జీవితాలలో పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులు వాడొద్దని, మీతో పాటు మీ కుటుంబ సభ్యులు, మీ స్నేహితులు ఎప్పటికీ పొగాకు మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను పరిచయస్తులకు, ఎటువంటి పొగాకు ఉత్పత్తులు వదొద్దని సూచించాలని, పొగాకు ఉత్పత్తులు వాడటం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. పొగాకు ఉత్పత్తులు వాడకం అత్యంత ప్రమాదకరమని, సిగరెట్, బీడీ, హుక్కా గుట్కా, ఖైనీ, జర్దా ఇలా ఏ రూపంలో పొగాకు వినియోగించినా చాలా ప్రమాదకరం, సిగరెట్ ద్వారా వచ్చే నికోటిన్ తో పాటు చాలా ప్రమాదకర రసాయనాలు శరీరంలోకి ప్రవేశించి డీఎన్ఏను బంధించి కణాల అసాధా రణ పెరుగుదలకు దారితీస్తాయి. దానివల్లనే ఊపిరితిత్తుల క్యాన్సర్ వస్తోంది. గుట్కాలు, పొగాకు దవడల పక్కన, పెద వుల కింద ఉంచటం వల్ల నోటి, గొంతు, ఉదరభాగ క్యాన్సన్లు వస్తాయి. పొగాకు ఉత్పత్తులేవీ వాడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఉద్యోగులు మరియు ఏ.ఎన్.ఎమ్.లు , ఆశా కార్యకర్తలతో ప్రతి ఒక్కరూ పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంటూ మన చుట్టూ ఉన్న వారిని కూడా పొగాకు వాడకుండా పొగాకు ఉత్పత్తుల ద్వారా వచ్చే అనారోగ్య సమస్యలను వివరిస్తామని, పర్యావరణాన్ని పొగాకు ఉత్పత్తుల వినియోగము నుండి రక్షించుటకు ప్రయత్నిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.డి. ప్రోగ్రాం అధికారి డా కృష్ణ మోహన్, స్థానిక మెడికల్ ఆఫీసర్ డా. నారాయణ స్వామి, డి.పి. ఓ. రేణయ్య, ఎపిడమాలజిస్ట్ డా. ప్రవలిక, ఆఫీస్ సూపరింటెండెంట్ రమేష్, వైద్య అధికారులు విజయ్ కుమార్, ఆర్ %జ%, కేశవులు, కుమార్, ప్రవీణ్, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## ఐటీడీఏ ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ధ్వంసం

**- ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి - కొత్త ప్లాంటును ఏర్పాటు చేసి చెంచుల తాగునీటి సమస్య తీర్చాలి**



**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామ చెంచు గిరిజనుల కాలనీలో ఐటీడీఏ ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ధ్వంసం చేసిన వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్రావు, నిరంజన్ డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించిన తర్వాత చెంచు గిరిజనులతో కలిసి వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం ఐటిడిఏ ఆధ్వర్యంలో చెంచు గిరిజనులకు శుద్ధ జల అందించడానికి మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిందన్నారు. చెంచు గిరిజనులతో పాటు గ్రామ ప్రజలకు కూడా దాహార్తి తీర్చుతూ స్వచ్ఛమైన నీటినందించే ఈ వాటర్ ప్లాంట్ ను ఉద్దేశపూర్వకంగా కాలనీలో నివాసం ఉంటున్న నిమ్మల సలేశ్వరం అనే అతను తన ట్రాక్టర్ డోజర్ తో ధ్వంసం చేశారని తెలిపారు. గ్రామపంచాయతీ బోర్ ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్ కు నీటినందించి శుద్ధి చేసిన జలాన్ని ప్రజలు వాడేవారని ఇట్టి వాటర్ ప్లాంట్ ను ధ్వంసం చేయడం వల్ల చెంచు గిరిజనులకు నీటిపాట్లు తప్పడం లేదని వాపోయారు. చెంచులకు భయభ్రాంతులను గురి చేస్తూ మినరల్ వాటర్ ప్లాంట్ ను ధ్వంసం చేసిన వ్యక్తిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా కొత్త ప్లాంటు ఏర్పాటు చేసి తాగునీటి వసతి కల్పించాలని కోరారు.

## ఇంజనీరింగ్ 'బీ' కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ద్వారానే భర్తీ చేయాలి - బి.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే. రామకృష్ణ



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ 'బి' కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ద్వారానే భర్తీ చేయాలని బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే.రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు లక్షల రూపాయలు తీసుకుంటూ సీట్లను భర్తీ చేసుకుంటున్నారని అలాంటి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని' బీ' కేట గిరి సీట్లను కౌన్సెలింగ్ ద్వారా నే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు దోపిడీ చేస్తున్నాయని సీట్లను కౌన్సెలింగ్ ద్వారా ఇవ్వకుండా లక్షల రూపాయలకు అమ్ముకుంటూ విద్యా వ్యాపారం చేస్తున్నాయని, డిమాండ్ ఉన్న కోర్సుల సీట్లను ఇష్టానుసారంగా భారీగా ఫీజులు పెంచుతున్నారని మరియు సీట్లను బ్లాక్ లో పెడుతూ మెరిట్ విద్యార్థులకు ఇవ్వకుండా ఎవరైతే ముందుగా లక్షల రూపాయల ఫీజులు చెల్లిస్తారో వారికే సీట్లు ఇస్తున్నారని, కొన్ని కోర్సులకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ఆ సీట్లకు అడ్మిషన్ కొరత సృష్టించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయల ఫీజులు రాబట్టడం చాలా బాధాకరమనిఅన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యలు సీట్ల భర్తీలో భారీగా అక్రమాలు చేస్తున్నాయని, అనేక ఇంజనీరింగ్ కళాశాలలు నిబంధనలు పాటించకుండా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం చాలా దౌర్భాగ్యమైన పరిస్థితి అని అన్నారు. కేవలం అధికారులు కళాశాలకు తనిఖీలకు వెళ్లే సమయంలో మాత్రమే విద్యా అర్హతకలిగిన టీచింగ్ సిబ్బందిని తాత్కాలికంగా నియమించుకుంటూ అనంతరం విద్యా అర్హత లేని వారితో కళాశాల నిర్వహణ చేస్తూ పలు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. డొనేషన్ల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా దోపిడీ చేసే ప్రైవేట్ యాజమాన్యాలను గుర్తించి దోపిడిని అరికట్టే విధంగా అధికారులు పూర్తిస్థాయిలో విచారించి చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రపంచ పోగాకు వ్యతిరేక దినోత్సవం ర్యాలీ : డిఎంహెచ్ఓ సౌభాగ్య లక్ష్మి



**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** శుక్రవారం రోజు ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం పురస్కరించుకొని స్థానిక నారాయణ పేట ఆర్డిఓ ఆఫీస్ ప్రాంగణం నుండి అవగాహన ర్యాలీ డిఎంహెచ్ఓ సౌభాగ్య లక్ష్మి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఇట్టి ర్యాలీలో సిబ్బంది నినాదాలు చేస్తు పాత బస్టాండ్ సావర్కర్ చౌరస్తా వరకు చేరుకోవడం జరిగింది. ముందుగా డీఎంహెచ్ఓ డాక్టర్ సౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ సమాజం పొగాకు, గుట్కా సేవించడం వల్ల ఆరోగ్యానికి హాని కల్గిస్తుందని దీని వల్ల ఉపిరితిత్తులకు సంభందించిన వ్యాధులు, నోటి కౌన్సర్ వస్తుందని తెలిపారు. దీని ప్రభావం పిల్లలపైన, విద్యార్థుల పైన ఎక్కువగా ఉంటుందని, వీటి అమ్మకాలు జరిగితే %జూూూా ఖచ్%- 23 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకొనబడునని పిల్లలను పొగాకు, గుట్కా ఉత్పత్తి ఫ్యాక్టరీలలో పనికి ఉంచుకోరాదని తెలిపారు. ప్రతి ఆరోగ్య సిబ్బంది పొగాకు, గుట్కాలు చేవిస్తే కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. అలాగే ర్యాలీ అనంతరం ర్యాలీలో పాల్గొన్న సిబ్బందితో సబ్ యూనిట్ అధికారి అశోక్ కుమార్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో ప్రోగ్రాం అధికారులు అధికారులు - డాక్టర్లు ఎన్.శైలజ, ఎస్. బాలాజీ రావు, గోవిందరాజు లు, ఎంపీహెచ్ఎస్ శంకర్ , తచితరాణి, ఏఎన్ఎమ్ లు శివ శేషమ్మ జయంతి పుష్ప పుష్పలత, రామేశ్వరి, సరస్వతి. హెల్త్ అసిస్టెంట్స్ - గోపాలక్రిష్ణ, చంద్రశేఖర్, అలాగే స్థానిక ఆశ వర్కర్లు తదితరులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## ముగిసిన నెట్ బాల్ వేసవి శిక్షణ శిబిరం



**ధన్వాడ మేజర్‌న్యూస్:** మే 1 నుండి 31 వరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (రాష్ట్ర క్రీడా ప్రతిపాదిక సంస్థ )వారి ఆదేశాలనుసారము జిల్లా యువజన మరియు క్రీడల అధికారి శెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో 31 రోజులు గా నిర్వహించిన వేసవి నెట్ బాల్ శిక్షణ తరగతులు ముగిశాయి ఈ శిక్షణలో ధన్వాడ మండలంలోని 50 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. వీరికి ప్రతిరోజు ఉదయం సాయంత్రం కోచ్ డా. రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో తర్ఫీదు ఇవ్వడం జరిగింది వీరికి ప్రవీణ్ రెడ్డి బీజేవైఎం క్రీడా దుస్తులు అందించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ భోగం బాలయ్య యోగ మాస్టర్ ఏర్వ శ్రీహరి, శ్రీనివాస్ నాయుడు, శేఖర్,హనుమంతు పాల్గొన్నారు

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని ప్రాథమిక హెల్త్ సెంటర్ నందు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరిగినది. ఈ కార్యక్రమం ఉద్దేశించి డాక్టర్ కీర్తి మాట్లాడుతూ ప్రజలు పొగాకు బారిన పడకుండా ఆరోగ్యంతో ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ కీర్తి, డాక్టర్ అనురాధ, డాక్టర్ మునీర్, కథలప్ప, తుళజారామ్, ఏఎన్ఎంలు సుమలత, సుమిత్ర, రాణి, వరలక్ష్మి, పద్మ, ఆశ వర్కర్లు విజయలక్ష్మి, అనురాధ, చంద్రకళ, నర్సింగమ్మ,మౌనిక,సుమిత్ర, నిర్మల,అనిత తదితరులు పాల్గొన్నారు.

## టీబి నిర్ధారణ పరీక్షలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం టీబీ నిర్ధారణ పరీక్ష కార్యక్రమం నిర్వహించారు. క్యాంపులో 130 మందికి ఎక్రేలు 30 మందికి తెమడ పరీక్షలు చేయడం జరిగిందని డాక్టర్ శివ కాంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధి అంటువ్యాధి అని తగ్గినప్పుడు గాలి తుంపర్ల ద్వారా వేరొకరికి వ్యాపిస్తుందని వ్యాధి లక్షణాలను గురించి వివరించారు టీబీ నిర్ధారణ పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు అనంతరం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు సందర్భంగా డాక్టర్ శివకాంత్ మాట్లాడుతూ పొగాకు సంబంధించిన సిగరెట్లు గోవాలు వాడుకోవద్దని ప్రతిజ్ఞ చేశారు ఐసిఎంఆర్ వెంకటేష్ సూపర్వైజర్ మరియమ్మ. కోఆర్డినేటర్ కుమార్. ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## జిల్లాలో సహకార సంఘాల కు ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లాలోని ఎనిమిది (08 )మత్స సహకార సంఘాలకు, ఒక(01) కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కు,ఒక( 01)గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల కు రాష్ట్ర కో ఆపరేటివ్ ఎలక్షన్ అథారిటీ ఎన్నికలు నిర్వహించ నున్నట్లు జిల్లా సహకార అధికారిణి,జాయింట్ రిజిస్ట్రార్ ఏ.పద్మ ఒక ప్రకటన లో తెలిపారు . పైన పేర్కొన్న జూన్ 6 వ తేది నుండి జూన్ 28 తేది లోపు ఎన్నిక పూర్తి చేయడానికి షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు ఆమె తెలిపారు వివిధ సహకార సంఘాలు ఎన్నికల ప్రతిపాదన లకు సంభందించి విధి నిర్వహణలో ఉన్న సంఘ పాలక వర్గాలు/పర్సన్ ఇన్చార్జి కమిటీ లు /అధి కారిక పరిపాలకుడు/అడహక్ కమిటీ సంఘా నికి ఎన్నికలు జరిపించాలని కమిటీ యొక్క పదవి కాలం ముగియుటకు కనీసం 60 రోజుల ముందు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ కి ప్రతిపాదనలు సమర్పించవలెనని ఆమె తెలిపారు. ఇట్టి సహకార సంఘాల ఎన్నికల ప్రతిపాదనలు సంభందిత శాఖ ద్వారా గాని లేదా జిల్లా సహకార అధికారి ద్వారా గాని రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ తెలంగాణ ,హైదరాబాద్ గారికి ప్రతిపాదనలు పంప వలసినదిగా ఈ ప్రకటన లో ఆమె పేర్కొన్నారు.

# గద్వాల్ కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన కల్పించిన షీ టీమ్స్ బృందం

### - మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది



**గద్వాల మేజర్ న్యూస్** జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్స్ ఆద్వర్యంలో ప్రజలకు షీ టీమ్స్ యొక్క కార్యకలాపాలపై గద్వాల్ కేంద్రంలోనీ రైల్వే స్టేషన్ లో ప్రయాణికులకు అవగాహన కల్పించడం జరిగింది . ఈ సందర్భంగా షీ టీమ్స్ బృందం వారు మాట్లాడుతూ. ఎవరైనా పోకిరీలు అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మాట్లాడిన లేదా వాళ్లతో ఫోటోలు దిగే మోసం చేసిన లేదా ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించిన బ్లాక్ మెయిల్ చేసిన ఇబ్బందులకు గురి చేసిన వారి వెంటపడిన వేదించి సతాయించిన వెంటనే షీ టీమ్స్ నెంబర్ 8712670312 కి ఫిర్యాదు చేయాలని మీ పేరు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని మైనర్ అమ్మాయిలకు పెళ్లిళ్లు ఎక్కడైనా జరిగిన చో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ,డయల్ 100 కి కాల్ చేయాలని మహిళలు, అమ్మాయిల జోలికి వెళ్లి పొరపాటున చిన్న కేసైనా కూడా ప్రభుత్వ ఉద్యోగం రాదని తెలుపనైనది చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినచో చట్టరీత్య చర్యలు తప్పవు అని వివరించనైనది అలాగే ఈవ్-టీసింగ్ గురించి, మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మహిళా రక్షణ, మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నపిల్లలను వెట్టిచాకిరి నుండి బయటపడేసి వారి బాల్యాన్ని అందమైన జీవితంగా మలచుకోవడానికి బాటలు వేయడం అని తెలిపినారు. అదేవిధంగా ఎవరైనా బాలల చేత పనులు చేయిస్తే వారు బాలకార్మిక చట్టం కింద శిక్షార్హులు అవుతారని, 18 సంవత్సరాలలోపు బాలబాలికలను పనిలో పెట్టుకోకూడదని, అదేవిధంగా గృహాల నందు పిల్లలను ఇంటి పని చేయడానికి పెట్టుకున్నా వారు కూడా ఈ చట్టం కింద శిక్షార్హులు అవుతారని, బాలలు ఎవరైన తమ ప్రాంతాల్లో పనిచేస్తున్నట్లు తెలిస్తే 1098కి సమాచారం అందించాలని ఎలాంటి ఆపద సమయంలో నైనా డయల్100 కు కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఆకతాయిలు వలన మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే 8712670312 నంబరుకు ఫోన్ చేసి కానీ, వాట్సాప్ ద్వారా మెసేజ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదును అందుకున్న వెంటనే షీ టీం పోలీసులు బాధిత మహిళలకు అండగా నిలుస్తారని తెలిపారు.

# చెంచుల ఆర్థిక పరిపుష్టి కోసం దేశీయ నాటు కోళ్ల పంపిణీ

### - కోనేరు సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఇస్మాయిల్



**లింగాల, మేజర్ న్యూస్:** చెంచు గిరిజనుల ఆర్థిక పరిపుష్ట కోసం దేశీయ నాటు కోళ్ల పెంపకం దోహదపడుతుందని కోనేరు సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఇస్మాయిల్ అన్నారు. శుక్రవారం కోనేరు సంస్థ ఆధ్వర్యంలో పద్మన్నపల్లి గ్రామంలో 10 మంది నిరుపేద ఆదివాసి చెంచు గిరిజనుల కుటుంబాలకి ఒక్కొక్కరికి 5 దేశీయ నాటు కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న చెంచు గిరిజనులను చైతన్యపరిచి వారి జీవితాలలో వెలుగు నింపేందుకు కోనేరు సంస్థ చేయూత నందిస్తున్నదని అన్నారు. చెంచులు ఆర్థిక స్వలాంభాన సాధించడానికి వివిధ మార్గాల ద్వారా కోనేరు సంస్థ ఉపాధి కల్పించడంలో భాగంగా పెరటి తోటల పెంపకం, సేంద్రియ సాగు ప్రోత్సాహం, కూరగాయల విత్తనాల ను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నాటు కోళ్లను ఇస్తే వాటిని పెంచుకొని వృద్ధి చేసుకుని తద్వారా వాటిని అమ్ముకొని జీవనోపాధి పొందవచ్చునని సంస్థ ఉద్దేశమని అన్నారు. చెంచులు ఆర్థికంగా రాణించేందుకు కోనేరు సంస్థ అన్ని విధాల తోడ్పాటు అందిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బయన్న చిట్టెమ్మ, సలేశ్వరం, రాము ,గురవయ్య, వీరస్వామి తదితరు పాల్గొన్నారు.

# చెంచుల మనోహక్కులను దెబ్బతీస్తున్న అధికారి



**అమ్రాబాద్ మేజర్ న్యూస్.** అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో నల్లమల్ల చెంచుల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఐటీడీఏ కార్యాలయం పై ఏర్పాటు చేశారు ఈ కార్యాలయానికి 2015 16 లో సీనియర్ అసిస్టెంట్గా హెూదాలో ఏకైక ఉద్యోగి గా ఉంటూ నాటి నుండి నేటి వరకు తిష్టవేసిన చెంచుల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను ఖర్చు చెయ్యకుండా అడ్డుపడుతున్నారని అలాగే ఆ నిధులను ప్రతి ఏడాది తిరిగి పంపుతూ చెంచులకు అన్యాయం చేస్తున్నాడని జిల్లా చెంచు సేవా సంఘం నాయకులు ఐటిడిఏ ప్రెసిడెంట్ ప్రసాదు రాజు అంజయ్య శంకరు రాజు పెద్దిరాజు లింగస్వామి తదితరులు శుక్రవారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారి శరత్ కుమార్కు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల కోసం కార్యాలయానికి వచ్చిన చెంచులను కులం పేరుతో దూషించి అవమాన అవమానించడం ఎవరికి చెప్పకుంటారో చెప్పుకోమని నీ ఇష్టం ఉన్నచోట ఫిర్యాదు చేసుకో అంటున్నాడు నాకు భయమేమీ లేదు భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వాళ్లు ఆరోపించారు అతని అహంకారమైన విధానానికి భయపడి చెంచులు కార్యాలయానికి రాకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేసి కావున ఇలా ఇబ్బందులు పెడుతున్న సీనియర్ అసిస్టెంట్ జాఫర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకుని అతనిని ఇక్కడి నుంచి తొలగించాలని ఫిర్యాదు చేశారు

# పదవిరమణ చేసిన ఉప్పునుంతల ఎంపీడీవో

### - ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఉద్యోగం పొందిన నాటి నుండి పదవి విరమణ అనేది తప్పనిసరిగా ఉంటుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు శుక్రవారం ఉప్పునుంతల మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహించిన లక్ష్మణరావు పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.గత 8ఏళ్లుగా ఉప్పునుంతల మండల ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వహించి అందరితో కలిసి మెలసి ఉండి సాటి అధికారులు ప్రజాప్రతినిధుల మన్ననలు పొందటమే కాకుండా ఉత్తమ ఎంపీడీఓగా అవార్డు పొందారని ఆయన ప్రశంసించి అభినందించారు అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ 8 ఏళ్ల నా సర్వీసులో ఉప్పునుంతల మండల ప్రజలు,తోటి అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించి సహకరించారని అందుకుగాను వారికి కృతజ్ఞతలు అని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు కార్యక్రమ అనంతరం ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు ఎంపీడీఓ అధికారులు ఆయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ తిప్పర్తి అరుణ నర్సింహారెడ్డి, జడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డి,సింగిల్ విండో ఛైర్మెన్ సత్తు భూపాల్ రావు,నాయకులు కట్ట ఆనంతరెడ్డి, నర్సింహారెడ్డి,తహశీల్దార్ శ్రీకాంత్, ఎస్ఐ లెనిన్ అచ్చంపేట, బాల్మూర్, వంగూర్, లింగాల మండలాల ఎంపీడీఓలు, ఎంపీడీఓ అధికారులు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికి మకర తోరణం బహుకరణ





**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండలానికి చెందిన ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం పెబ్బేరు మండలం శ్రీరంగాపురం లోని శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికి నాలుగు లక్షల విలువైన వెండి మకరతోరణం సమర్పించారు. మకర తోరణం సుమారు మూడున్నర కిలోలు ఉంటుందని తెలిపారు. పూజా అనంతరం శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు,భజన కార్యక్రమాలు చేసి, అమ్మవారికి మకరతోరణం ధరింపజేశారు. ఈ సందర్భంగా ఆర్ .వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబానికి ఆ లక్ష్మీదేవి అమ్మవారి ఆశీస్సులు, ఎల్లవేళలా ఉంటాయని పూజారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల శ్రీశ్రీ చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు, పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ధి వేడుకలకు ఆర్టీసీ ఉద్యమకారులను ఆహ్వానించాలి




**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి వేడుకలకు ఆర్టీసీ ఉద్యమకారులను గుర్తించి ఆహ్వానించాలని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఫోరం అధ్యక్షుడు ఎ.రాజసింహుడు శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం చేసిన సకలజనుల సమ్మె లో ఆర్టీసీ ఉద్యోగులు 27 రోజులు పాల్గొని, సీమాంధ్రుల వేధింపులు,అరెస్టులు,కేసులు జైలు శిక్షలకు గురై,ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలకంగా వ్యవహరించి ఎన్నో త్యాగాలు చేశారని గుర్తు చేశారు, తీరా రాష్ట్రం సిద్ధించాక సరియైన గుర్తింపునివ్వక నిర్లక్ష్యానికి గురైయ్యామని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.జూన్ 2 న జరిగే దశాబ్ధి వేడుకలకు ఆహ్వానించి తగిన ప్రాధాన్యతతో గౌరవించాలని రాజసింహుడు విజ్ఞప్తి చేశారు.

## సమస్యలు పరిష్కరించకుంటే జూన్ 13న కలెక్టరేట్ల ముట్టడి : సిఐటియు



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే జూన్ 13న కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి అన్నారు. ఆశావాకర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ హెల్త్ కమ్యూనిటీ వర్కర్స్ ఆశ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించిన అనంతరం డి ఆర్ ఓ రవికుమార్, డిఎంహెచ్ఓ మాస్ మీడియా అధికారి తిరుపతి రావు కు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఆశ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన పరీక్షను తక్షణమే ఉపసంహరించుకోవాలని ,ఆశ వర్కర్లకు కనీస వేతనం 26,000 అమలుపరచాలని. పల్స్ పోలియో ,టీబి, మలేరియా తదితర వాటికి అదనపు బిల్లులు చెల్లించాలని ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన, ఉపాధ్యక్షురాలు యాదమ్మ ,పద్మ ,బేబీ, మహాలక్ష్మి ,బాగ్య, మహాలక్ష్మి ,ఆశీర్వాద పాల్గొన్నారు.

## రైతులకు పత్తి విత్తనాలపై అవగాహన : ఏఈఓ వంశీ



**చారకొండ, మేజర్ న్యూస్ :** జాగ్రత్తలు తీసుకొని కొనుగోలు చేయాలని ఏ వంశీ అన్నారు శుక్రవారం మండలంలోని సిరుసనగండ్ల రైతు వేదికలో పత్తి విత్తనాలపై ఏఈఓ వంశీ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నకిలి విత్తనాలు కొనుగోలు చేయకుండా నాణ్యతమైన విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేయాలని అన్నారు. లైసెన్సులు లేని డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయరాదని అన్నారు . విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని అన్నారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన ఇన్స్పెక్టర్ గురు రాజారావు

## - దంపతులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశిన జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లాలో కమ్యూనికేషన్ విభాగంలో పనిచేస్తున్న ఇన్స్పెక్టర్ గురు రాజారావు శుక్రవారం పదవి విరమణ చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన పదవి విరమణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పాల్గొన్నారు. పదవి విరమణ పొందిన రాజారావు భార్య మనీషాను దంపతులు ఇద్దరిని పోలీస్ అధికారులు ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. పోలీస్ శాఖలోని కమ్యూనికేషన్ విభాగంలో 1984 బ్యాచ్ కమ్యూనికేషన్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన ఆర్.గురు రాజారావు గత 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని, హెడ్ కానిస్టేబుల్ గా, ఏ.ఎస్.ఐగా, ఎస్.ఐగా, సీఐ గా పదోన్నతి పొంది శుక్రవారం రోజు పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించి, ఎలాంటి రిమార్క్ లేకుండా పదవి విరమణ చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రజా రక్షణ కోసం తమ ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయక పోలీసులు పనిచేస్తారని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని ఇన్స్పెక్టర్ గురురాజా రావు పోలీస్ శాఖకు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని ఎస్పి పేర్కొన్నారు. పదవి విరమణ అనంతరం కూడా రిటైర్డ్ పోలీసు ఉద్యోగులకు ఏలాంటి అవసరం వచ్చినా, పోలీసు శాఖ సహాయ సహకారాలు ఉంటాయని, జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. అలాగే ఈ రోజు పదవి విరమణ పొందుతున్న సిఐ కి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని ఎస్పి తెలిపారు. పోలీస్ శాఖలో పని చేసి పదవి విరమణ పొంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ పొందిన వారికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హూల్ హక్, డిఎస్పి ఎన్ లింగయ్య, సిఐ లు శివ శంకర్, చంద్ర శేఖర్, రాజేందర్, రమ్ లాల్, కమ్యూనికేషన్ ఎస్సై నవీన్, సిబ్బంది అమ్రేష్, గోపాల్, స్వామి, శ్రీను, ఎస్ఐ లు, జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## సిఐటియు శిక్షణ తరగతులు : సిఐటియు రాష్ట్ర నాయకులు పుట్ట అంజనేయులు




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రం లోని యోగ భవనంలో రెండవ రోజు కొనసాగాయి. సిఐటియు విశిష్టత సిఐటియు నిర్మాణం సరళీకుత ఆర్థిక విధానాలు వివిధ రాజకీయ పార్టీల వైఖరిపై సిఐటియు రాష్ట్ర నాయకులు పుట్ట ఆంజనేయులు శుక్రవారం బోధించారు. పుట్టాంజనేయులు మాట్లాడుతూ సిఐటియు 1970 సంవత్సరంలో ఏర్పడిందని కార్మికుల హక్కుల కోస ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు సరళీకృత ఆర్థిక విధానాలపై అలుపెరుగని పోరాటం చేసిందని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికుల హక్కులు కాలరాసే పని చేసింది తప్ప కార్మికుల మేలు కోరిన దాఖలాలు లేవని దేశంలో ఉన్న కోటి మంది స్కీం వర్ కర్లు తో వేటిచాకిరి చేయిస్తూ నారు వారికి కనీస వేతనం 26,000 ఇవ్వకుండా వారిని శ్రమ దోపిడీకి గురి చేస్తుందని అన్నారు. మోడీ పాలనలో కార్మికులకు నష్టం చేసే విధంగా 42 కార్మిక చట్టాలను కుధించి నాలుగు కోడ్లుగా విభజించి స్వాతంత్రం రాకముందు నుంచి కార్మికులు అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి సాధించుకున్న సంఘం పెట్టుకునే హక్కు, ఎనిమిది గంటల పని దినాల స్థానంలో 12 గంటలు పని విధానం, కాంట్రాక్టు విధానాన్ని చట్టబద్ధం చేయాలని, కార్మికులకుపనిభద్రత లేకుండా చేసే అనేక కుట్రలు మోడీ ప్రభుత్వం చేసిందని ఆయన అన్నారు. మోడీ పాలనలో కోటీశ్వరులు అంతా శతకోటీశ్వరులయ్యారని ఆదాని అంబానీ లాంటి బడా పెట్టుబడిదారుల ఆస్తులు విపరీతంగా పెరిగాయని కార్మికులు మాత్రం కనీస అవసరాలు తీర్చుకోలేని స్థితికి నెట్టబడ్డారని అన్నారు. ఇలాంటి ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం అంతా ఏకతాటిగా ఎదుర్కోవాలని రాబోయే రోజుల్లో కార్మికులకు నష్టం కలిగించే ఎలాంటి చర్యనైనా ఐక్య పోరాటాల ద్వారా ప్రతిఘటించాలని దానికి సిఐటియు ఎల్లవేళలా అండగా ఉంటుందని దేశంలో ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టి ఐక్య పోరాటాల్లో అన్ని సంఘాలను భాగస్వాములుగా చేసినటువంటి చరిత్ర సిఐటియు కు ఉందని అన్నారు. రెండు రోజులపాటు జరిగినరాజకీయ శిక్షణ తరగతుల్లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు సిఐటియు సహాయ కార్యదర్శి పొదిలి రామయ్య, మల్లేష్ సిఐటియు కోశాధికారి అశోక్, జిల్లా నాయకులు శివరాములు, దశరథం ప్రసంగం జిల్లా నాయకులు లక్ష్మణ్ సిఐటియు నాయకులు విజయ గౌడ్, రామకృష్ణ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చంద్రకళ మరియు అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులు వివోఏ గ్రామపంచాయతీ మున్సిపల్ భవన నిర్మాణం మిషన్ భగీరథ హమాలీ తదితర రంగాలకు సంబంధించిన కార్మికులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కారించండి

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి కూలీల డబ్బులు, వారి సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాని ముట్టడించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ ,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలోని గుడేబల్లూర్ గ్రామంలో ఉపాధి కూలీలు గత మూడు నెలలుగా ఉపాధి పనులు చేసిన వారి అకౌంట్లో డబ్బులు పడకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యంగా పనిచేసిన కూలీలకు వారానికి ఎంత డబ్బులు పడతాయో అధికారులు తెలపక అయోమయంలో కూలీలు ఉన్నారు. పనులు జరిగిన 15 రోజుల్లో డబ్బులు చెల్లించాలి కానీ నెలలు గడుస్తున్నా డబ్బులు రాకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు టెంటు ,మంచినీళ్లు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాబట్టి వాటన్నింటిని అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. గ్రామంలో జాబ్ కార్డు లేని కూలీలు జాబ్ కార్డుల కోసం దరఖాస్తు పెట్టుకున్న నెలలు గడుస్తున్న జాబ్ కార్డులు జాడ లేకపోవడం విడ్డురమ్మన్నారు. కావున తక్షణమే అధికారులు స్పందించి ప్రతికూలికి జాబ్ కార్డు అందించి పెండింగ్ డబ్బులను కూలీల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో, ఏపీవోలకు సమస్యలతో కూడీన వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎంపీడీవో జానయ్య తెలుపడంతో ధర్నా విరమించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేవప్ప , మారెప్ప, తాయప్ప ,పార్వతి మహాదేవ్ ,ఎల్లప్ప, ఎల్లమ్మ,కొంకల రేణుక, తిమ్మప్ప, ,బాలు కూలీలు పాల్గొన్నారు

## పట్టపగలు రెండు ఇండ్లలో చోరీ : మూడు లక్షల నగదు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** హనుమాన్ గడ్డ కాలనీలో గురువారం మధ్యాహ్నం రెండు ఇళ్లలో గుర్తుతెలియ నీ వ్యక్తులు చోరీకి పాల్పడి మూడు లక్షల ఇరవై వేల రూపాయలు నగదు 24 తులాల వెండి మూడు మాసాల బంగారు కమ్మలు దొంగలించినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన వెంగలాయపల్లి అలివేల తో పాటు కోడలు కొడుకు కలసి ఇల్లు తాళం వేసి కొత్తకోటలోని దేవుని దర్శనానికి వెళ్ళింది తిరిగి సాయంత్రం 6 సమయంలో ఇంటికి వచ్చి చూడగా ఇంటికి వేసిన తాళం తెరుచుకొని బీరువా పగలగొట్టి బీరువాలో కొత్తగా ఇల్లు నిర్మాణం చేపట్టేందుకు తన సమీప బంధువు నుంచి తీసుకొచ్చిన మూడు లక్షల రూపాయలు 24 తులాల వెండి గొలుసులు మూడు గ్రాముల బంగారు కమ్మలు దొంగిలించారని బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు అదేవిధంగా హనుమాన్ల గడ్డ కాలనీకి చెందిన ఒల్లెపు బోయ శ్రీను వ్యవసాయము హామాలి పని చేస్తూ ఉండేవాడని అయితే గురువారం 10 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి హమాలి పని కోసం బయటికి వచ్చాడు శీను తిరిగి సాయంత్రం 6 గంటల సమయంలో ఇంటికి వెళ్లి చూడగా ఇంటి తలుపులు పగలగొట్టి బీరువాలో ఉన్న 20000 రూపాయలు నగదు మూడు తులాల వెండి గొలుసులు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

## ఆర్అండ్‌బిలో అటెండర్ స్వీపర్‌ని వెంటనే నియమించాలి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నెలల తరబడి క్లీన్ చేయకపోవడంతో దుమ్ము దూళితో పేరుకుపోవడంతో జూన్ రెండు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆర్అండ్‌బిలో క్లీన్ చేయడానికి అటెండర్ స్వీకర్ లేకపోవడంతో ఏఈలు హడావుడిగా ఆర్అండ్ బి కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తూనారు. మక్తల్ టు అనుగొండ రోడ్డు ఆర్ అండ్ బి పనులు చేస్తున్న కార్మికులతో అదనపు పనులు చేయిస్తున్నారు అని సిఐటియు జిల్లా కో కన్వీనర్ గోవింద్ రాజ్ అన్నారు తక్షణమే, అటెండర్, స్వీపర్ ని నియమించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ముగిసిన వేసవి శిక్షణ శిబిరం



**గోపాలపేట,మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మే ఒకటో తేదీ నుండి జిల్లా యువజన క్రీడల అధికారి ఆదేశానుసారం నిర్వహించిన ఫుట్బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపు నేటితో ముగిసింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి గణేష్ కుమార్ జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ చంద్రశేఖర్ స్కూల్ గేమ్స్ సెక్రటరీ సురేందర్ రెడ్డి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ నందిమల్ల తిరుపతి సీనియర్ క్రీడాకారులు సందీప్ రవి విష్ణు అంజి పాల్గొన్నారు.

## వైద్య రంగంలో మరో ముందడుగు వేసిన నారాయణపేట



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని పి ఎస్ సునంద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో శుక్రవారం తీవ్రమైన నడుమునొప్పితో బాధపడుతున్న వ్యక్తికి డాక్టర్ ప్రసాద్ శెట్టి ఆధ్వర్యంలో వెన్నెముక ఆపరేషన్‌ను విజయవంతం చేసిపేషంట్‌కు భాదనుండి విముక్తి కలిగించడం జరిగినది. దామర్ గిద్ద మండలం కందెన్ పల్లికి చెందిన మౌలాలి అనే వ్యక్తి గత 3 సంవత్సరాల నుంచి తీవ్రమైన నడుము నొప్పి మరియు కాళ్ళు గుంజడం లాంటి సమస్యలతో బాధపడుతూ వివిధ నగరాలలోని సంబంధిత డాక్టర్లని సంప్రదించినప్పటికీ సరైన ఫలితం లేకపోవడంతో నారాయణపేట లోని పిఎస్ సునంద హాస్పిటల్ వైద్యులు డా.ప్రసాద్ శెట్టి ని సంప్రదించడంతో వారు ఆపరేషన్ చెయ్యాలని సూచించారు. డాక్టర్ సూచన మేరకు శుక్రవారం రోజు అట్టి క్లిష్టమైన నడుము ఆపరేషన్ ను ప్రసాద్ శెట్టి, దీపికా శెట్టి, సాయికృష్ణ,మరియు హరినాథ్ డాక్టర్ల ఆధ్వర్యంలో విజయవంతంగా చేశారు. ఇలాంటి క్లిష్టమైనవెన్నముక ఆపరేషన్లు ఇదివరకెప్పుడు నారాయణపేట ఆసుపత్రుల్లో చేయలేదని ఈవిధంగా అన్ని రకాల వైద్య సేవలు ఇక్కడి ప్రజలకి అతి తక్కువ ధరలలో అందుబాటులోకి తీసుకురావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని డా.ప్రసాద్ శెట్టి ని పేషెంట్ కుటుంబ సభ్యులు, బంధువులు పేట జిల్లా ప్రజలు అభినందించారు.

## హెూటల్ తినడానికి వెళ్లి వృద్ధుడు మృతి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రము లో హెూటల్ తినడానికి వెళ్లి వృద్ధుడు మృతి చెందిన ఘటన జరిగింది, స్థానిక ఎస్ఐ తిరుపతి రెడ్డి తెలిపిన సమాచారం మేరకు కేశంపేట్ గ్రామానికి చెందిన పూడూరు మల్లయ్య అనే 75 సంవత్సరములు వృద్ధునికి నలుగురు కూతుర్లు, ఇద్దరు కొడుకులు కలరు, సుమారు 18 సంవత్సరాల క్రితమే తన భార్య చనిపోవడంతో కేశంపేటలో ఒక్కడే ఇంటి వద్ద ఉంటున్నాడు. కూతుర్లు పెళ్లి చేసుకుని వెళ్లిపోయారు,ఒక కుమారుడు గతంలో చనిపోగా ,ఉన్న ఒక్క కొడుకు హైదరాబాదులో కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.కాగాగురువారం ఉదయం తన సొంత పనిపై మల్లయ్య రేవల్లి కి వచ్చాడు.ఉదయం వచ్చి ఇక్కడే ఉండడంతో ఆకలితో ఎండలకు తట్టుకోలేక నీరసించి సమీపంలోని హెూటల్ కి వెళ్లి టిఫిన్ చేయడానికి కూర్చోగా కూర్చున్న తోటే పడిపోయి చనిపోయాడు.తన కూతురు సుభద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు ఇచ్చినట్టు ఎస్ఐ తిరుపతి రెడ్డి తెలిపారు.కాగా మలయ్య గుండె పోటు కారణంగా మరణించినట్టు ప్రాథమిక నిర్ధారణ కు వచ్చినట్టు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మఖ్తల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, లయన్స్ క్లబ్ సభ్యులు వట్టం రతన్ కుమార్ గుప్తా, వట్టం అనూష 18వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా స్థానిక పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో లయన్స్ క్లబ్ మఖ్తల్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షుడు అంబాదాస్ రావు తెలిపారు. సుమారు 500 మందికి అన్నదానం చేశారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు అరవిందాచారి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం ఆలయం బయట కేక కట్ చేసి పలువురు నేతలు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వట్టం రతన్ కుమార్ గుప్తా, అనూష వివాహ వార్షికోత్సవ సందర్భంగా పూజలు నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వట్టం రవితేజ, లయన్స్ క్లబ్ మఖ్తల్ అధ్యక్షుడు అంబాదాస్ రావు, కోశాధికారి అంజన్ ప్రసాద్, నేతలు డాక్టర్ శ్రీ రామ్, కోళ్ళ వెంకటేష్, అనుగొండ శ్రీనివాసులు, సత్యాంజనేయులు, ఆడెం శ్రీనివాస్, మామిళ్ల పృథ్వీరాజ్, సిద్దలింగప్ప, శరణప్ప, కావలి తాయప్ప ,వాసవీ రాము, విజయ్ కుమార్, అంజయ్య ఆచారి, టింగిలి గోపాల్, జంగం సురేష్, శ్రీనాథ్, రాము, అరవింద్, లక్ష్మణ్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడు రవీంద్రప్ప పై ఎంఈఓ వ్యక్తిగత దూషణలు సరి కాదు





**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండలంలోని మద్దూర్ గ్రామం లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు రవీంద్రప్పను ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ వ్యక్తిగతంగా దూషించ డం వలన తీవ్ర మనస్థాపానికి గురైన రవీంద్రప్ప అనారోగ్య పాలయ్యారు.ఈ ఘటనకు తీవ్ర కోపోద్రిక్తులైన అయన కుటుంబ సభ్యులు స్థానిక సిసి కుంట తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్లు నర్మద. వనిత.లకు ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ మద్దిలేటికి ఆయన భార్య రాజేశ్వరి ఫిర్యాదు చేశారు. ఈ పిర్యాదులో తన భర్తను ఎంఈఓ వ్యక్తిగత దూషణలే కాకుండా ప్రధానోపాధ్యాయుల పదవి నుండి తొలగింపు ఉత్తర్వులు కూడా ఇచ్చారు. ఈ సంఘటనకు తన మనసులోనే తీవ్ర మనస్థాపానికి గురై అనారోగ్య పాలయ్యారని, ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకునే అధికారం పైఅధికారులకు ఉంటుంది కానీ వ్యక్తిగత దూషణలకు పాల్పడే అధికారం లేదని నా భర్త ఆత్మభిమానాన్ని దెబ్బతీసే విధంగా ఎంఈఓ ప్రవర్తించడం విద్యాశాఖ కే సిగ్గుచేటని ఆరోపించారు. ఇటువంటి సంఘటనలు కుటుంబాలను అస్తవ్యస్తం చేస్తాయని ఇందుకు కారణం అయిన ఎంఈఓ పై చర్యలు తీసుకోవాలని కోరారు. వీరి వెంట ఉన్న టి. ఎస్.యు. టి. ఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రవికుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.కిష్టయ్య,మండల అధ్యక్షులు జి. జయంతి, ప్రధాన కార్యదర్శి గోపాల్ లు ఎంఈఓ చర్యలను ఖండించారు

## నిందితులను కఠినంగా శిక్షించాలి - బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ లోని సాయి మల్లికార్జున వైన్స్ దగ్గర జరిగిన సంఘటనలో మృతి చెందిన శ్రీకాంత్ యాదవ్ కుటుంబాన్ని శుక్రవారం అడ్డాకుల మండలంలోని బలీదుపల్లి గ్రామంలో మృతుని కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి మనోధైర్యమిచ్చారు. సంగెం సూర్యారావు మాట్లాడుతూ ఈ సంఘటన జరిగి నెల రోజులు కావస్తున్న ఇంతవరకు అసలు నిందితులను పట్టుకోకుండా కాలయాపన చేయడంమృతిచెందినశ్రీకాంత్‌యాదవ్ కుటుంబానికి తీరని వేదనని మిగులుస్తున్నారని, ఎన్ని రాజకీయ ఒత్తిళ్లు ఉన్న, ఇద్దరు నిందితుల వెనక రాజకీయ నాయకుల పాత్ర ఎంత ఉన్న చట్టం తన పని తాను చేసుకుపోవాలని లేనిపక్షంలో నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించేంత వరకు బీసీ సమాజ్ బాధిత కుటుంబ తరపున పోరాడుతుందని ఆయన అన్నారు. జిల్లా పోలీస్ పెద్దలు ఈ విషయంలో కలుగజేసుకోవాలని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. లేనియెడల ఇక్కడ జరిగిన ఈ సంఘటనను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం కొరకు పోరాడుతామని ఆయన అన్నారు. చేతికొచ్చిన కొడుకు దూరమైతే వాళ్ల కుటుంబం పడే బాధ వర్ణనాతీతమని, ఈ విషయంలో పోలీసులు, నాయకులు స్పందించి మిగతా నిందితులను పట్టుకొని శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఏం. శ్రీనివాస్ సాగర్, బీసీ సమాజ్ కో కన్వీనర్ సవారి సత్యం, పెద్దమందడి మాజీ ఎంపీపీ దయాకర్, పెద్దమందడి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేణు, కురుమూర్తి, మహేష్,శ్రీధర్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## జీవవైవిద్యాన్ని కాపాడాలి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రకృతిలో జీవించే ప్రతి జీవిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిదని తద్వారా జీవవైవిద్యాన్ని కాపాడగలుగుతామని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ తెలిపారు. గోపాల్పేట మండలం బుద్ధారం గ్రామంలో విశ్వ వాణి గ్రామాభివృద్ధి సంఘం భవనంలో, సంఘ సహకారంతో జన విజ్ఞాన వేదిక వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 13 రోజులపాటు గ్రామంలోని వివిధ తరగతుల విద్యార్థులకు జరుగుతున్న సైన్స్ సమర్ క్యాంప్ లో భాగంగా పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న హెూంగార్డ్ , సామాజిక కార్యకర్త చీర్ల కృష్ణ సాగర్ శుక్రవారం మన పరిసరాలలో జీవించే పాముల రకాలు విష పూరితమైన, విషరహితమైన పాముల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తు విష సర్పాలు కాటు వేసినప్పుడు కనబడే గుర్తులను, కాటు వేసినప్పుడు వెంటనే తీసుకునే ప్రథమ చికిత్స జాగ్రత్తలు వెంటనే హాస్పిటల్ కు తీసుకు వెళ్లాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు తెలిపారు. నాగుపాము,నీటి పాము, కట్లపాము రక్తపింజర వంటి పాములను ప్రత్యక్షంగా విద్యార్థులకు చూపిస్తూ అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ నాలుగు మొక్కల చొప్పున నాటాలని ప్రతిజ్ఞ చేయించారు. జీవవైవిద్య పరిరక్షణలో ఒక సామాజిక బాధ్యతగా కృష్ణ సాగర్ చేస్తున్న కృషి అభినందనీయమని జీవీ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవాణి గ్రామ అభివృద్ధి సంఘం సమన్వయకర్త ఉపాధ్యాయుడు శేఖర్ గౌడ్, సంఘ అధ్యక్షులు నాగేంద్రం, ప్రధాన కార్యదర్శి పుల్లా నాయక్ , స్నేక్ సొసైటీ సభ్యుడు గోపాల్, సంఘ సభ్యులు, వాసీద్ పాల్గొన్నారు.

## విత్తనాల అక్రమ రవాణా, నిలువల అడ్డుకట్టకు ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు - జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** విత్తనాల అక్రమ రవాణాలను, అక్రమ నిలువలను అడ్డుకోవడానికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తూ ఆకస్మిక తనిఖీల నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తెలిపారు. విత్తనాలు అక్రమ రవాణా జరగకుండా పట్టణంలోని విత్తన గోడౌన్‌లను పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... విత్తనాల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, అక్రమ నిలువలు జరగకుండా అడ్డుకోవడానికి రెవెన్యూ, పోలీస్ అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా విత్తన గోడౌన్స్ వద్ద అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని మె తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానంగా గోడౌన్స్ లో ఎటువంటి నకిలీ విత్తనాలు లేకుండా విత్తన సంచులను పరిశీలించి తనిఖీ చేస్తరని నిలువల ప్రతి ఒక్క రాకపోకలను, సమయం, తేదీ, పేరుతో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో నకిలీ విత్తనాలను పూర్తిగా అడ్డుకోవడానికి మండలాల వారీగా వ్యవసాయ అధికారులతో కలిసి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేసి ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. నకిలీ విత్తనాల అడ్డుకట్టకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నకిలీ విత్తన వ్యాప్తిని అడ్డుకుంటున్నట్టు ఆమె తెలిపారు. ప్రజలు, రైతులు అక్రమ నిలువలపై, రవాణాపై, నకిలీ విత్తన తయారీపై ఎటువంటి సమాచారాన్ని అయినా జిల్లా పోలీసులకు తెలపాలని సూచించారు.

## కానిస్టేబుల్‌ను సన్మానించిన పోలీసులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం కానిస్టేబుల్ ఎం శ్రీనివాస్ కేటి దొడ్డి మండల పోలీస్ స్టేషన్ బదిలీ అయినందున ఐజ ఎస్సై విజయభాస్కర్ చేతుల మీదుగా కానిస్టేబుల్‌కి శాలువా వేసిసన్మానం చేసి స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కానిస్టేబుల్ %వీ% శ్రీనివాస్ ఐజ మండల పరిధిలోని శాంతి భద్రత విషయంలో తన వంతుగా మంచిగా పని చేశారని ప్రజల మన్ననలు పొందారని ఇలాగే అయిజ పోలీస్ స్టేషన్లో ప్రతి ఒక్క పోలీస్ శాంతి భద్రత విషయంలో మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని ఎస్సై అన్నారు, కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** ముచ్చింతల గ్రామానికి చెందిన తొండ బాలమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. బాధిత కుటుంబానికి దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ఆదేశామేరకు వారి కుటుంబానికి 7000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ముచ్చింతల గ్రామ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, కె విష్ణు, గుంజ శ్రీనివాసులు మహిపాల్ రెడ్డి రాజువ్ రెడ్డి, మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో కారుకు నిప్పు అంటించిన కారు యజమాని



**కృష్ణ మేజర్ న్యూస్ :** పోలీస్ అధీనంలో ఉన్న కారుకు నిప్పు పెట్టిన ఘటన కృష్ణ పోలీస్ స్టేషన్ లో గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై నవీద్ కథనం ప్రకారం మండలంలోని గుడేబల్లూర్ గ్రామం వాసునగర్ కు చెందిన నరసింహ రాజు అలియాస్ వెంకన్న మే 29 తేదీ బుధవారం రాత్రి సమయంలో టైరోడ్ లో జాతీయ రహదారికి అడ్డంగా కారు ఆపి ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేశాడు. మద్యం సేవించి న్యూసెన్స్ చేయడంతో ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేసి ఆయనను, స్కార్పియో కారును అదుపులో తీసుకుని స్టేషన్‌కు తరలించారు. నర్సింహరాజును విడిచిపెట్టి కారును స్టేషన్ లోనే ఉంచుకున్నారు. అట్టి కారును గురువారం తెల్లవారుజామున కారు యజమాని పోలీస్ స్టేషన్ లోకి చొరబడి తన కారుపై పెట్రోల్ పోసి తానే నిప్పు పెట్టి పారిపోయాడు. సీసీ కెమెరాలను పరిశీలించగా నర్సింహారాజ్ నిప్పు పెట్టినట్లు తెలియడంతో ఆయనను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించినట్లు ఎస్సై తెలిపారు.

## పోక్సో కేసు బాధితురాలికి భరోసా తక్షణ సహాయ నిధి క్రింద ఆర్థిక సాయం



**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లా లో పోక్సో మరియు అత్యాచార బాధితులకు వైద్య , న్యాయ , సైకలాజికల్ సపోర్ట్ వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీస్ శాఖ లోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆద్వర్యంలో నడుపబడుతున్న బరోసా కేంద్రము బాదితులు ఆర్థికంగా కూడా ఎదిగేందుకు సహయ సహకారాలు అందిస్తుందని జిల్లా ఎస్పీ రితిరాజ్, తెలిపారు. పోక్సో మరియు అత్యాచార కేసులలో ఉన్న ఎంతో మంది బాధితులకు అన్ని రకాలుగా భరోసా కేంద్రం అండగా నిలుస్తోందనీ అలాగే భరోసా సిబ్బంది బాధితుల యొక్క నివాస ప్రాంతాలను సందర్శించి, వారి సాంఘిక, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు భరోసా బాధిత సహాయ నిధి క్రింద 5 నుంచి 10 వేల రూ" ల వరకు తక్షణ పరిహారం ఇవ్వడం జరుగుతుందని, దానిలో భాగంగా ఒక గ్రామానికి చెందిన ఒక పోక్సో కేసులో ఉన్న బాధితురాలికి వారి యొక్క ఆర్థిక పరిస్థితి ని దృష్టి లో పెట్టుకొని బాధితుల తక్షణ సహాయ నిధి కింద కుట్టు మిషన్ నేర్చుకోవడానికి 10,000/- వేల రూపాయలు బరోసా సిబ్బంది ఇవ్వడం జరిగిందనీ జిల్లా ఎస్పీ తెలిపారు. బాధిత మహిళలు బరోసా కేంద్రము కల్పిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని స్వతహాగా తమ కాళ్ళ పై తాము ఆర్థికంగా నిలబడగలిగి మహిళ సాధికారతలో బాగం కావాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## ఘనంగా నూతన ఎంబి ఎస్కోల్ మందిర ప్రారంభోత్సవం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రములోని ఎంబి ఎస్కోల్ నూతన చర్చ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వరి ఎంబి చర్చ్ సీనియర్ పాస్టర్ రెవ.ఎస్.వరప్రసాద్ హాజరై నూతన మందిర%శీ% ప్రారంభోత్సవ%శీ% చేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ దేవుని మహిమ మందిరంలో ఉండాలి.ఆయనను మహిమ పరిచే వారీగా మనం ఉండాలి.మనమే మిగతా వారికి ఆదర్శంగా ఇతరులకు మనమే ఆలయంగా కనిపించాలి . ప్రేమ, దయ, కరుణ గుణాలు కలిగి క్రీస్తు మనలో కనిపించే విధంగా ఆదర్శంగా జీవి%శీ%చాలని వాక్య సందేశం అందించారు. అనంతరం మందిర నిర్మాణం కోసం సహాయ, సహకారం అందించిన వారిని ప్రయాస పడి పని క్రమంగా జరిగించిన వారిని శాలువా పులమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కల్వరి ఎంబి చర్చ్ అసిస్టెంట్ పాస్టర్లు దానియేలు సుధీర్ .పి. మరియన్ .వైస్ చైర్మన్ బి ఐ.జాకబ్ సెక్రటరీ %జీ×%. డేవిడ్ .%ఘంర్% సెక్రటరీ ఇమ్మనెల్ రాజు .ట్రెజర్రర్ స్టీవెన్.%ఘంర్%. ట్రెజరర్ %ూా%.టైటస్ రాజేందర్ . కౌన్సిల్ నాయకులు మరియు వివిధ సంఘాల పాస్టర్లు నాయకులు మరియు స్త్రీల కమిటీ సమాజం వారు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చదివించి వారి ఎదుగుదలకు కృషి చేయాలి

### - ఉపాధి హామీ కూలీలకు బేటి బచావో బేటి పడావో పై అవగాహన



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చదివించి ఉద్యోగ అవకాశాలు కలిగే విధంగా ఎదగనిస్తే వారు ఇంటినే కాకుండా రాష్ట్రాన్ని దేశాన్ని పాలించే వారిగా తయారవుతారని జిల్లా మహిళా సాధికారత కేంద్రం సభ్యులు అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం వారు శుక్రవారం వనపర్తి జిల్లాలోని రాజపేట, ఈదుల బాయి తండాలో ఉపాధి హామీ కూలీలకు బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లో ఆడపిల్ల ఉండడం వల్ల ఆ ఇల్లు చాలా అందంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామంలో బాల్యవివాహాలు, బాల కార్మికులు, ఎవరైనా చిన్నవయసులోని పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తే 1098, మహిళలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఏ సమయంలోనైనా 181, వృద్ధులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు 14567 ఈ టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని వారు తెలిపారు. సమాచారం అందించడం ద్వారా ఒక వ్యక్తిని ఒక కుటుంబాన్ని సమస్యల్లో నుంచి బయట వేసిన వారు అవుతారని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎలాంటి సందేహాలు, భయ పడాల్సిన అవసరం లేదని ప్రతిజ్ఞ చేయించి తాండా వాసులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టులు శ్రీవాణి, సలోమి, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిట్రసి సుమ, ఉపాధి హామీ కార్మికులు ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర దశాబ్ది దినోత్సవ వేడుకలను ఘనంగా జరపుకుందాం

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుందామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్రం అవతరణ దశాబ్ది దినోత్సవం సందర్భంగా ఆ రోజు జిల్లా మరియు అన్ని మండల, గ్రామ కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ తరపున జాతీయ జెండా ఆవిష్కరించి, ఘనంగా రాష్ట్ర అవతరణ ఉత్సవాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ ,సేవాదళ్, యూత్ కాంగ్రెస్ ,ఎన్ ఎస్ యు ఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు ,ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి కోరారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ మండల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎక్స్ ఎంపీపీ గోవిందు గౌడ్

**పెంట్లవెల్లి మేజర్‌న్యూస్:** పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిన్నంబా యి, పెంట్లవెల్లి రెండు మండలాలకు శుక్రవారం నిర్వహించిన క్రికెట్ పోటీలను ఎక్స్ ఎంపీపీ గోవింద్ గౌడ్ ముఖ్య అతిథిగా, వైస్ ఎంపీపీ బీమ్ రెడ్డి , ముఖ్య నాయకులు నాగిరెడ్డి పాల్గొని ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, ఆటలు ఆడటం ద్వారా శరీరం దృఢంగా మారుతుందని అన్నారు. అదేవిధంగా మొదటి బహుమతి 10000/-ఎక్స్ ఎంపీపీ గోవింద్ గౌడ్, ద్వితీయ బహుమతి 5000/-వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, ముఖ్య నాయకులు నాగిరెడ్డి దాతగా కలరు. కార్యక్రమంలో జటప్రోలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ యాదవ్,నాయకులు, ముఖ్య నాయకులు, యువకులు యువ నాయకులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

## అంకిత భావంతో సేవ చేసిన వారిని ప్రజలు ఎన్నటికీ మరచిపోరు

### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ అంకిత భావంతో ప్రజలకు సేవ చేసిన వారిని ప్రజలు ఎన్నటికీ మరచిపోరని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్ ఈ సెక్షన్ సుపరిన్డెంట్‌గా పని చేస్తూ పదవి విరమణ చేసిన తహసిల్దార్ ముత్యాలు ను జిల్లా యంత్రాంగం ఘనంగా సన్మానం చేశారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముత్యాలు తన పదవి కాలంలో నిర్వహించిన విధులు వారి అంకిత భావాన్ని ప్రశంసించారు. ప్రజలకు సేవ చేసే ఉద్యోగులను ప్రజలు ఎప్పటికీ మరచిపోరని, ఉద్యోగులు ప్రజలకు సేవ చేసే సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

## సీడ్స్ దుకాణాలపై టాస్క్ ఫోర్స్ అధికారుల మెరుపు దాడులు



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ పట్టణంలో శుక్రవారం సీడ్స్ దుకాణాలపై అలంపూర్ తాలూకా టాస్క్ ఫోర్స్ టీం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మెరుపు దాడులు నిర్వహించారు. వానాకాలం ప్రారంభం కావడంతో రైతులు పత్తి మిరప కంది ఆముదం వంటి విత్తనాలను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో సీడ్స్ దుకాణాల్లో రైతులకు బ్రాండెడ్ విత్తనాలను మరియు నాణ్యమైన విత్తనాలు అమ్మకాలు చేయాలని టాస్క్ ఫోర్స్ అధికారులు దుకాణాల యజమానులను ఆదేశించారు రైతులకు నకిలీ విత్తనాలను అంటగడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఒరిజినల్ రసీదులు తప్పనిసరిగా అందజేయాలని యజమానులకు సూచించారు. వ్యవసాయ అధికారి శంకర్ లాల్, హెడ్ కానిస్టేబుల్ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగులో మెలుకువలు పాటించాలి : వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్



**వెల్దండ.** పంట సాగులో మేలుకోవాలి తప్పనిసరిగా పాటించాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని పెద్దాపూర్. చొక్కానపల్లి ప్రధాన కూడలిలో. రైతులకు పచ్చి రొట్ట ఎరువుల వాడకానీ వివరిస్తూ. ప్రభుత్వం అందిస్తున్న 60 శాతం సబ్సిడీతో. జిలుగా జనుము పల్లి పెసర. మండల పిఎసిఎస్‌లో అందుబాటులో ఉన్నాయనీ.అవసరమైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా విత్తనాలు కొనుగోలు వాటి రసీదులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ప్రతి రైతు తప్పనిసరిగా గుర్తింపు పొందిన అర్ధరాయి డీలర్ షాపులో అనే విత్తనాలు కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన విత్తనాల రసీదులు పొందాలని పంటకాలం పూర్తయ్యే వరకు రైతుల దగ్గర అందుబాటులో ఉంచుకోగలరని సూచించారు. గ్రామాలలో నకిలీ విత్తనాలు అమ్మకాలు జరిగినట్లు తెలిస్తే సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని రైతులకు సూచించారు. మరియు రైతులు సాగు చేసినటువంటి ప్రతి పంటను ఆయా వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర నమోదు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రైతులు శశిధర్ రెడ్డి. జంగయ్య. తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం



**మక్తల్ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు మే 1 నుండి 30 వరకు మక్తల్ మండలం కర్ని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఖో ఖో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని 30 రోజులపాటు నిర్వహించి, మే 30న సాయంత్రము 6 గంటలకు ముగింపు కార్యక్రమాన్ని చేయడం జరిగిందని ,వేసవి క్రీడా శిక్షణ శిబిరం కోచ్ పి ఈ టి బి.రూప శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలుపుతూ, ఖో ఖో వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో 80 మంది బాలబాలికలు పాల్గొన్నారని, వారికి క్రీడలలో మెరుగైన శిక్షణను ఇవ్వడం జరిగిందని, రాబోవు జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడలలో రాణిస్తారని, వారికి కలెక్టర్ , డి వై ఎస్ ఓ ద్వారా సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందని బి.రూప తెలిపారు. ప్రభుత్వపరంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు విద్యార్థులను క్రీడల వైపు మళ్ళించుటకు ఉపయోగపడిందని, గ్రామీణ ప్రాంతాలలోని స్టామినా కలిగిన క్రీడా ఆణిముత్యాలను వెలికితీయుటకు అవకాశం దొరికిందని, విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకున్నారని బి.రూప తెలిపారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేసిన విశ్రాంత పీఈటి బి. గోపాలమునకు బి.రూప కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ముగింపు వేసవి క్రీడా శిక్షణ శిబిర కార్యక్రమంలో 80 మంది బాలబాలికలు పాల్గొన్నారు.

## కేఎల్ఐ కాల్వ ద్వారా భూములు కోల్పోయిన రైతులకు త్వరలో నష్టపరిహారం

### - వనపర్తి డిఈ నరేందర్ రెడ్డి



**అడ్డాకుల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గుడిబండ గ్రామాలకు సాగు నీరు తీసుకుపోవడానికి మరమత్తులు చెస్తుండగా భూములు కోల్పోయి నష్టపరిహారం అందించడంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులకు.పరిహారం రాకపోవడంతో సుంకరాంపల్లి గ్రామ రైతులు కాలువ మరమత్తులు అడ్డుకున్నారు విషయం తెలుసుకున్న వనపర్తి డిఈ నరేందర్ రెడ్డి శుక్రవారం, అడ్డాకుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి, సుంకరాంపల్లి రైతులతో మాట్లాడి దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తో మాట్లాడి తొందర్లోనే నష్టపరిహారం చెల్లిస్తామని వనపర్తి డిఈ నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు దీంతో రైతులు తమ భూమిలో కాల్వ మరమత్తులకు ఒప్పు కొని రైతులు హర్షం ప్రకటించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీహరి, మరియు సుంకరాంపల్లి, కందూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తిమ్మాయి పల్లి కాంగ్రెస్ నాయకులు గోసుల కొండన్న కానాపురం మన్యం మన్నెంకొండ తదితరులు పాల్గొన్నారు

## కరాటే పరీక్షల సమ్మర్ క్యాంపు విజయవంతం



**పాలమూరు మేజర్ న్యూస్** ఆర్కే స్పోర్ట్స్ కరాటే డూ మార్సిల్స్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా కొనసాగిన సమ్మర్ క్యాంప్ లో కరాటే బెల్ట్ పరీక్షలు శుక్రవారం నాటికి విజయవంతంగా ముగిశాయని ఆ సంస్థ అధ్యక్షులు రవికుమార్ తెలిపారు. తమ అకాడమీ ఆధ్వర్యంలో, స్థానిక మహబూబ్నగర్ గ్రామర్ స్కూల్ ఆవరణలో, నిర్వహించిన కరాటే బెల్ట్ పరీక్షలలో, 22 మంది విద్యార్థ లు పాల్గొని, బెల్స్ సాధించారని తెలిపారు. వీరులో 13 మంది ఎల్లో బెల్ట్, రెండు ఆరెంజ్ బెల్ట్స్ ,ఒక బ్లూ, ఒక గ్రీన్, రెండు బ్రౌన్ బెల్ట్, సాధించారని కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారని చెప్పారు

# ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

### - పొరపాట్ల కు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని నాగర్ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ సూచించారు. నెలికొండ మార్కెట్ యార్డులో జూన్ 4న చేపట్టనున్న నాగర్ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్జర్వర్లకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 2వ విడత శిక్షణ తరగతులు నిర్వహించారు. కౌంటింగ్ నిర్వహణ సందర్భంగా పాటించాల్సిన నిబంధనలు, అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈవీఎంల ఓట్ల లెక్కింపు ఎలా చేయాలి, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును ఎలా చేపట్టాలి అనే అంశాలపై సంబంధిత అధికారులు, సిబ్బందికి వేర్వేరుగా శిక్షణ అందించారు. పలువురు కౌంటింగ్ సిబ్బంది వ్యక్తపరిచిన సందేహాలను మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నాగర్‌కర్నూలు పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉదయం 6 గంటలకు కౌంటింగ్ సిబ్బంది ఓట్ల లెక్కింపు కేంద్రం వద్దకు చేరుకోవాలని, రాండమైజేషన్ ద్వారా కేటాయించిన ఆ జాబితాను అనుసరిస్తూ వారికి ఆయా నియోజకవర్గాల వారీగా టేబుళ్లను కేటాయించడం జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కింపు కోసం నాగర్ కర్నూలు, అచ్చంపేట గద్వాల వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 16 టేబుళ్లు, కల్వకుర్తి, కొల్లాపూర్, అల్లంపూర్ నియోజకవర్గాలకు 14 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నామని, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కు ప్రత్యేకంగా 14 టేబుల్ లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు వీలుగా సిబ్బంది అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును చేపట్టి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా సమయం వృధా చేయకూడదని, అదే సమయంలో పొరపాట్లకు ఆస్కారం ఉండకుండా పూర్తి అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, పోస్టల్ బ్యాలెట్ ఓటు తిరస్కరణకు గురైతే అందుకు గల కారణాలను అభ్యర్థులు, వారి ఏజెంట్లకు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈవీఎం ల ఓట్లను ఒక్కో రౌండ్ వారీగా జాగ్రత్తగా లెక్కిస్తూ, ప్రతి రౌండ్ కు ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే సంబంధిత నిపుణులు వచ్చి సరిచేస్తారని, కౌంటింగ్ ప్రక్రియను యథాతథంగా కొనసాగించాలని తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందితో పాటు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో వివిధ కార్యకలాపాల నిర్వహణ కోసం నియమించబడిన ప్రతి ఒక్కరూ వారివారి విధులను అంకితభావంతో నిర్వర్తించాలని, అనుమానాలకు, గందరగోళాన్ని తావిచ్చేలా వ్యవహరించకూడదని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లు అనుమతించబడవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే సహాయ రిటర్నింగ్ అధికారులను సంప్రదించి వారి దృష్టికి తేవాలని అన్నారు. ముఖ్యంగా కౌంటింగ్ సూపర్వైజర్లు, సూక్ష్మ పరిశీలకులు ఓట్ల లెక్కింపు ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. కౌంటింగ్ సెంటర్‌లో సిబ్బందికి అల్పాహారం, భోజనాల కోసం కూడా తగిన ఏర్పాట్లు చేశామని అన్నారు. మైక్రోఓబ్సర్వర్లు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పక్కాగా నిబంధనలను పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో శిక్షణ నోడల్ అధికారి డిప్యూటీ సీఎం గోపాల్ నాయక్ ఎల్ డి ఎం కౌశల్ కిషోర్ పాండే తదితరులు పాల్గొన్నారు

## శిథిలావస్థకు చేరిన చిన్న నీటిపారుదల శాఖ కార్యాలయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని 18వ వార్డు శివాజీ చౌక్ వద్ద ఉన్న చిన్న నీటి చిన్న నీటిపారుదల శాఖ కార్యాలయం శిథిలావస్థకు చేరి ఇటీవల కురిసిన వర్షానికి ప్రహరీ గోడ కూలిపోవడం జరిగింది. ఈప్రహరీగోడ కూలిపోవడంతో రాత్రి సమయంలో ఆసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్నా రని, మున్సిపల్ చైర్మన్ సత్యం దృష్టికి తీసుకపోయిన పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ నాయకులు ముత్యం యాదవ్ శుక్రవారం ఆరోపించారు, కూలిన ప్రహరీగోడ చుట్టూ వెంటనే కంచె ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## పదవీకాలం ముగిసిన వెంటనే ఎన్నికలు

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలోని మత్స్యకారుల, గొర్రెల పెంపకం దారుల, కల్లుగీత కార్మికుల సహకార సంఘముల పదవీకాలం ముగిసిన వెంటనే ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సహకార అధికారి ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. అడిషనల్ రిజిస్టర్/రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ, తెలంగాణ హైదరాబాద్ సూచనల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లా లోని రెండు మత్స్య సహకార సంఘాలు, రెండు గృహ నిర్మాణ సహకార సంఘాలు, ఒక గొర్రెల పెంపకం సహకార సంఘాలకు జూన్ 6 నుండి 28వ తేదీల మధ్యలో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు, పదవి కాలం ముగిసిన వెంటనే ఎన్నికల ను నిర్వహించుటకు గాను సంబంధిత శాఖ / జిల్లా సహకార అధికారి ద్వారా రాష్ట్ర సహకారఎన్నికల అథారిటీకి ప్రతిపాదనలు పంపవలసిందిగా తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలి : బీజేవైఎం నాయకులు

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఈ విద్యా సంవత్సరం మొదలవుతున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక నిధులను కేటాయించి, పాఠశాలల్లో విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలని బీజేవైఎం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నిధులను సక్రమంగా వినియోగించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. విద్యార్థులకు బాత్రూం వ్యవస్థ, మధ్యాహ్నం భోజనం వ్యవస్థ, త్రాగునీటి వసతి ,విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను సకాలంలో అందించే విధంగా చూడాలని వారు కోరారు. నూతన విద్యా విధానం 2020ని రాష్ట్రం లో పూర్తి స్థాయి అమలు చేయాలని , అకాడమీక్ క్యాలెండర్‌ని రూపొందించాలని అన్నారు. సరైన సమయంలో నూతన విద్య సంవత్సరం ప్రారంభించాలని, పీజీకోర్స్‌లకు కౌన్సిలింగ్ సకాలంలో ఉంచి వారికీ జాబ్ క్యాలెండర్ ని విడుదల చెయ్యాలని వారు పేర్కొన్నారు. యూనివర్సిటీ, ప్రభుత్వ విద్య సంస్థలను బలోపేతం చెయ్యాలలని, విద్య ఉపాధి అవకాశాలను కల్పించాలని, యూనివర్సిటీలకు వీసీ లను పూర్తి స్థాయిలో ఎలాంటి పైరవిలు లేకుండా పారదర్శకంగా నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ,యువమోర్చా నాయకులు ఉపేంద్ర యాదవ్, జిల్లా జనరల్ సెక్రెటరీ రాజశేఖర్,భారతీయ జనతా యువమోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456